# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 20 జూన్ 2024 , పేజీలు 08




## క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



2 లో

## జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలన దిశగా కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



2 లో

### సికిల్ సెల్,అనీమియాను నిర్మూలించడానికి

## ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి

### జిల్లా పాలానాధికారి రాజర్షి షా





2 లో

### నూతన కలెక్టర్ అభిలాష అభినవ్‌ని కలిసిన

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్

నిర్మల్ జూన్ 19, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లాకి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ కలెక్టర్‌ని బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. జిల్లావ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్‌కి తెలపడం జరిగింది.వర్షాకాలం రాగానే అనేక వ్యాధులకు గురికావడం వంటివి జరుగుతున్నాయని తెలిపారు.కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూడా పాల్గొన్నారు.



## ఎంపీని కలిసిన సఖినాపూర్ గ్రామస్తులు



తలమడుగు,
19 జూన్, సూర్య మేజర్ న్యూస్

తలమడుగు మండలంలోని సకినాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఇటీవల ఆదిలాబాద్ ఎంపీగా గెలుపొందిన గోడం నగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శారవాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేలా కృషి చేయాలని యువకులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు కనపర్తి చంద్రకాంత్ , బోండ్ల వెంకటస్వామి , మెస్రం నగేష్ సురేందర్,ఉమా రావు,రాహుల్,రాజు,కుమ్ర హనుమాన్లు, సోమన్న, ఆత్రం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - పీహెచ్ సీ వైద్యాధికారి డా. సతీష్

లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్

ఈనెల 20 న గురువారం జరిగే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వెంకట్రావుపేట రైతువేదికలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేశంలో హెచ్ఈవో లక్ష్మణ్ స్వామి మాట్లాడుతూ.. లక్షెట్టిపేట మండలంలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 10,216 పిల్లలను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ లో, అంగన్వాడీ సెంటర్స్ లో భోజనం అనంతరం అల్బెండజోల్ మాత్రలను తప్పకుండా అందించాలని అన్నారు. బడికి హాజరు కాని పిల్లలకు ఈనెల 27 న మాప్ అప్ డే రోజున తిరిగి మాత్రలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విజయ ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్ మూర్త, హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్, ఇసాక్ అహ్మద్, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఎంల్ హెచ్ పీలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలన దిశగా కృషి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జూన్19, సూర్య మేజర్ న్యూస్ :** ప్రపంచ సికిల్సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో పూర్తి స్థాయిలో సికిల్సెల్ను నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో సికిల్సెల్ పక్షోత్సవాలను జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 3వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సికిల్సెల్ నిర్మూలనపై ప్రత్యేక



అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మందమర్రి పట్టణంలో 430 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని 149 ఉప కేంద్రాలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలలో ఆశ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సికిల్ సెల్ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రత్యేక ప్రచార శిబిరాలలో పరీక్ష సౌకర్యాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి జన్యు పరంగా సంక్రమిస్తుందని, లక్షణాలలో ఎర్ర రక్తకణాలు తమ రూపాన్ని కోల్పోవడం జరుగుతుందని, దీనితో రక్తనాళాలలో రక్తం ప్రవహించడంలో ఇబ్బందులు ఏర్పడుతాయని, ఫలితంగా చచ్చుపడిపోవడం, ఎముకలు బలహీనం అవుతాయని, ఇతర అనేక వ్యాధులకు కారణమవుతాయని అన్నారు. ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తించడంతో అసాధారణ స్థితి నుండి సాధారణ స్థితికి మార్చవచ్చుని, శిశువులు, బాల్యదశలో ఉన్న వారికి ఈ వ్యాధి ప్రమాదకరమని, మోచేతులు, మోకాళ్ళపై తీవ్ర నొప్పులు ఏర్పడతాయని, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండెజబ్బులు రావచ్చని తెలిపారు. సికిల్ సెల్ నిరోధించడానికి వివాహానికి ముందు ఆడ, మగ తప్పనిసరిగా రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, ప్రోగ్రాం అధికారి డా. ఫయాజ్, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఓ. ప్రశాంతి, సబ్-యూనిట్ అధికారులు నాందేవ్, సత్యనారాయణ, వైద్యాధికారి డా. రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు మానసిక, శారీరక

## ఉల్లాసానికి దోహదపడతాయి

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జూన్ సూర్య మేజర్ న్యూస్**

పిల్లల మానసిక, శారీరక అభివృద్ధిలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని కలిగించడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల్లో స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతాయని చెప్పారు. ఒక జట్టుగా ఉండటం వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి వుంటే దేనినైనా సాధించగలుగుతామని అన్నారు. క్రీడల ద్వారా క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు ఉ టుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ





సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకుగాను గొప్ప లక్ష్యంతో నిర్వహించిన బడిబాట కార్యక్రమం మంచి ఫలితాలను సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతిభా వంతులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత

**లక్షణ చాంద, జూన్ 19,సూర్య మేజర్ న్యూస్,**

బడిబాట కార్యక్రమంలో భాగంగా లక్షణచాంద మండలంలోని పార్పెల్లి,మల్లాపూర్,జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం రోజున జడ్పిటిసి సభ్యుడు ఓస రాజేశ్వర్ పాఠశాలను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలను మరియు నోటుబుక్కులను పంపిణీ చేశారు. జెడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థు లందరూ పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు. ఈరోజు నిర్వహిస్తున్న సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా పాఠశాలను సందర్శించి, తగు సూచనలను తెలిపారు. 2024 సంవత్సరం నుండి 10 జిపిఏ సాధించిన మల్లాపూర్, మునిపల్లి విద్యార్థులకు 2000 వేల రూపాయల ప్రోత్సాహం అందజేస్తానని అని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశం రమేష్, ఎంపీటీసీ గోవర్ధన్,ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సికిల్ సెల్,అనీమియాను నిర్మూలించడానికి

## ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి

**- జిల్లా పాలానాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాదు,జూన్19,సూర్య మేజర్ న్యూస్**



జాతీయ నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమాన్ని స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమములో జిల్లా పాలనాధికారి రాజర్షిషా ,అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతు కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సేల్ అనీమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషి చేస్తున్నాయని,అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాతో పాటు మన ఆదిలాబాద్ జిల్లా కూడా ఉండడంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతున్నదని అన్నారు.ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి పిల్లలకు వ్యాపిస్తుందని 0 నుండి 40 ఏళ్ల వయసు కలిగిన వారికి సికిల్ సేల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఇక్కడికి వచ్చిన వారందరూ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు రక్త వ్యాధి , రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందని,గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాపిస్తుందని వారి సంరక్షణను మెరుగైన భవిషత్తు కోసం స్క్రీనింగ్ టెస్ట్, అవగాహన కార్యక్రమాలు చేపట్టి వ్యాధి వ్యాప్తిని తగ్గించ వచ్చని తెలిపారు. 2047 నాటికి పూర్తిగా తొలగించాలనే లక్ష్యం కాగా ఆ లక్ష్యానికనుగునంగా పని చేయాలన్నారు.సికిల్ సెల్ అనీమియా అంటే ఇది ఒక వంశానుగత రక్త రుగ్మత , సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయనీ, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువుని ఆక్సిజన్ సరఫరా చేస్తుంటాయి . అయితే కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్తకణాలు కొడవలి సికిల్ ఆకారంలోకి మార్పు చెందుతాయి ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్త కణంలోని ఒక జన్యు సికిల్ సేల్ గాను ఒకటి మామూలుగా గాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సేల్ క్యారియర్లు అంటారు. వీళ్ళకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలకు రక్త కణంలోని రెండు జన్యులు వంపుతిరిగి ఉంటాయి అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్య మొదలవుతాయి సాధారణ రక్త కణాల జీవిత కాలం 120 రోజులైతే సికిల్ సేల్ రక్త కణాలు జీవిత కాలం 20-25 రోజులు మాత్రమే సికిల్ రక్తకణాలు నశించిపోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి కాకపోవడం తో ఈ వ్యాధి ఉన్నవారు రక్తహీనతకు గురవుతారు అంతే కాక సికిల్ రక్త కణాలు వంపు తిరిగి ఉండటం వల్ల సన్నటి రక్తనాళాల్లో సరిగ్గా ప్రవహించలేక శరీర భాగాలకు ఆక్సిజన్ అందటం తగ్గిపోతుంది అందువలన ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోక పోతే తీవ్రమైన సమస్యలతో బాధపడవలసి వస్తుందని జన్యుపరమైన మార్పులు వచ్చి ఈ రక్త హీనత జబ్బు కు సరైన మందులు లేవు.

### సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు...

ఈ వ్యాధి యొక్క లక్షణాలు సాధారణంగా 6 నెలల వయస్సులో ప్రారంభమవుతాయి. అవి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి భిన్నంగా ఉంటాయి,అవి కాలక్రమేణా మారవచ్చు.ఉదాహరణకు ఈ క్రింది సంకేతాలు మరియు లక్షణాలు :1. రక్త హీనత/ దీర్ఘకాల కామెర్లు (జాండీస్) ఉండటం2. కీళ్ళ దగ్గర, ఛాతీ దగ్గర మరియు నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట.3. చేతులు మరియు కాళ్ళు వాపు 4. ఇన్ఫెక్షన్లు తరచుగా సంభవిస్తాయి 5. యుక్త వయస్సు లేదా పెరుగుదలలో జాప్యం 6. దృష్టి సమస్యలు

చికిత్స: మందులు,శస్త్ర చికిత్స, రక్త మార్పిడి,మూల కణాల మార్పిడి , జీవనశైలి మార్పులు మరియు స్వీయ సంరక్షణ ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చు.దీనికి సంబంధించి 2047 వరకు భారత ప్రభుత్వం 2023-2024 బడ్జెట్లో ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డా.ప్రభాకర్ రెడ్డి హైదారాబాద్, జై సింగ్ రిమ్స్ డైరెక్టర్,నరేందర్ రాథోడ్. డి ఏం ఎచ్ ఓ , డా.సాధన డిప్యూటీడి ఏం ఎచ్ ఓ. డిడి ట్రైబల్ దిలీప్ కుమార్, వై సీ శ్రీనివాస్,డిఐఒ గజానన,డి ఎల్ ఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత ధరలకే
# విత్తనాలు, ఎరువులు విక్రయించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,19 జూన్, సూర్య మేజర్ న్యూస్**

విత్తనాలను, ఎరువులను ఎక్కువ ధరకు విక్రయిస్తే డీలర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల



గోదాంను, ధరల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలను, ఎరువులను విక్రయించాలని డీలర్లను ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాన్ని సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని తెలిపారు. ప్రతి షాపు ముందు డీలరు లైసెన్సు వివరాలు, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిష్టర్లో పొందుపరచాలని చెప్పారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుండి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలు అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రం కిసాన్ రావు కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి

**తలమడుగు,19 జూన్, సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని కోసాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేస్తం కిషన్ రావు అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని బుధవారం మండల జడ్పిటిసి గోకా గణేష్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్ పోశెట్టి నారాయణ దేవర పాటేల్ మణిరవ్ తదితరులు ఉన్నారు.



## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మీ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని ఏం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో 66 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ





తెలంగాణ రాష్ట్ర తొలిమాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేదింటి ఆడబిడ్డలకు ఇంటికి పెద్ద దిక్కుగా ఆలోచించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కళ్యాణ లక్ష్మి పథకం అని అన్నారు , ఎందరో మంది ఆడబిడ్డలకు ఈ కళ్యాణ లక్ష్మి ఆర్థిక భరోసాగా నిలిచింది అని అన్నారు , ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెను ఎక్కింది అని అన్నారు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం మేము అధికారంలోకి రాగానే వెంటనే ఇస్తాం అని మోసం చేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభత్వం అని అన్నారు.తులం బంగారం కాదు కదా ఒక్క ఇనుప కడ్డీ కూడా ఎవ్వరికీ ఇవ్వలేదు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల జెడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు , ఎంపిపి మల్లికార్జున్ , సింగిల్ విండో ఛైర్మెన్ అలి , వాంకిడి మండల జెడ్పీటీసీ అజయ్ కుమార్,సింగిల్ విండో ఛైర్మెన్ పెంటూ ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**కాగజ్‌నగర్ టౌన్,జూన్19,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు దాదాపు 170 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఐసిఐసిఐ మరియు ఎస్ బ్యాంకులలో రిలేషన్షిప్ ఉద్యోగాల భర్తీ కొరకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ మాట్లాడుతూ యువత ఇలాంటి జాబ్ మేళాలో పాల్గొనడం ద్వారా ప్రైవేటు రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన యువత ఖాళీగా ఉండకుండా ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం 35 మంది మొదటి దశలో ఎంపిక కాగా వీరికి ఆన్ లైన్ ద్వారా రెండవ దశ ఎంపిక ప్రక్రియ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధి సాయి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్ మెంట్ సెల్ ఇన్చార్జి డి.జనార్ధన్,డా.వి.దేవేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జైనూర్ జూన్19 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.జైనూర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క,డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి.సంబరాలు.జరుపుకున్నారు.నాయకులు,కార్యకర్తలు ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు.అనంతరం సేవా మార్గంలో ఆ పార్టీ శ్రేణులు ముందుకు కదిలారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ..దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ వ్యక్తిత్వమని,అణగారిన వర్గాల పక్షాన నిలబడాలన్నది ఆయన దృక్పథం అని అన్నారు.రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కుడ్మెత విశ్వనాథ్ రావు ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్,జైనూర్ మండల అధ్యక్షుడు షేక్ ముఖిద్,లింగాపూర్ మండల అధ్యక్షుడు లోకేందర్ ,నాయకులు రషీద్,జమీర్,అమృత్ రావు, పంద్రం షేకు, ప్రకాష్,గంగారాం,నాగోరావు,సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరయంగా విద్యుత్ సరఫరా



**తలమడుగ్,,జూన్19,సూర్య మేజర్ న్యూస్**

బీభత్సమైన వర్షాలు పడుతున్న వడగలుపులు వస్తున్న వాటితో విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపోయి విద్యుత్ లైన్ లపై పడిపోయిన సమాచారమొచ్చిన వెంటనే మండల విద్యుత్ అధికారి సతీష్ కుమార్ ఆయన టీం స్పందించి చెట్లు పడిపోయిన విద్యుత్ స్తంభాలు విరిగిపోయిన వంగిపోయిన వైర్లు తెగిపోయిన స్థలాలకు చేరుకొని చక చక పనులు పూర్తి చేసి తలమడుగు మండల ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్పందించి యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు చేపడుతున్నారు. వర్షాకాలం మొదలైన కారణంగా తడిసిన విద్యుత్ స్తంభాలను ప్రజలు తాకకుండా ఉండాలని వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని మరియు ఐ ఎస్ ఐ మార్క్ గల విద్యుత్ మోటార్లను ఫుట్ వాల్వులను వాడాలని, వ్యవసాయ బావుల దగ్గర విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలని మండల విద్యుత్ అధికారి సతీష్ కుమార్ సూచించారు.



సూర్య

గురువారం 20 జూన్ 2024

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఈనెల 12న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లా పర్యటనలో భాగంగా వాంకిడి మండలం సవాతి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం జిల్లాకేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోగల కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. విద్య, భవనాలు, రోడ్లు, భూములు, ఇండ్ల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు తెలిపారు. రానున్నది వర్షాకాలం కావడంతో గిరిజన గ్రామాల్లో అత్యవసరమైన చోట రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు సత్వరమే చేపట్టాలన్నారు. విద్య, వైద్యంకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వమండలాధికారి లోకేశ్వరరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, విద్యాశాఖ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా పంచాయితీ అధికారి భిక్షపతి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చేను దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి లోయలో పడి యువకుడి మృతి



**జైనూర్ జూన్19 సూర్య మేజర్ న్యూస్**

లింగాపూర్ మండలంలోని ఎల్లాపటార్ గ్రామానికి చెందిన మహమ్మద్ అప్సర్ హాకాని అను అన్నదమ్ములు వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్ తో తేదీ19రోజున ఉదయం 11 గంటలకు చేనుకు వెళ్ళినారు. మహమ్మద్ అప్సర్ చేనును దున్నుతుండగా అందాజా ఒంటిగంటకు లోయ వైపు వెళ్లే క్రమంలో ట్రాక్టర్ వెనుక వైపు చూస్తూ అజాగ్రత్తగా నడపడం వలన ట్రాక్టర్ అదుపుతప్పి లోయలో ట్రాక్టర్ తో పాటు పడిపోయాడు. అక్కడే ఉన్న మహమ్మద్ హాకాని వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చి, లోయలోకి దిగి అప్సర్ ను బయటకు తీసి చూడలా చూడగా అప్సర్ ట్రాక్టర్ లో ఇరుక్కుని చనిపోయి ఉన్నాడు. మృతుని సోదరుడు హాకాని ఫిర్యాదు మేరకు లింగాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## తైబజార్ వేలం వాయిదా

**శ్రీరాంపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల నస్పూర్ మున్సిపల్ కార్యాలయం నందు మేకల మార్కెట్, తైబజార్ రుసుము వసూలుకు గాను బుధవారం రోజున ఉదయం 11 గంటలకు జరిగిన వేలంపాట వాయిదా వేయడం జరిగినది. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమల్ల వేణు, కమిషనర్ చిట్యాల సతీష్ అధ్యక్షతన జరిగిన వేలం పాటలో మేకల మార్కెట్ వేలం కు నలుగురు పాల్గొనగా, అలాగే తైబజార్ వేలంకు ఇద్దరూ పాల్గొనగా, మీరెవరు కూడా వేలం పాట పాడనందున, కావున వేలముకు సరి అయిన మెజారిటీ లేనందున వాయిదా వేస్తున్నామని, తదుపరి తేది త్వరలోనే పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని కమిషనర్ చిట్యాల సతీష్ అన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత భావి ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర కొన్ని వేల కిలోమీటర్లు చేపట్టారని దీని ప్రభావమే దేశాన్ని ఏకం చేసిందన్నారు . భవిష్యత్తులో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొనికెని దయనంద్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మండల కో అప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్,సీనియర్ నాయకులు ఆమనుల్లా ఖాన్,జన్నారపు శంకర్,తోట సత్యం,లక్ష్మీ పతి గౌడ్,అద్వల శంకర్, మైస శ్రీనివాస్,అశోక్,మ్యాదరి రాజేశ్వర్,మిర్జా బేగ్,షారుఖ్ ఖాన్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల వల్ల బుచ్చయ్య పల్లి నుండి మందమర్రి కి వెళ్లే రోడ్డు పనుల నిలిపివేత

**బెల్లంపల్లి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బుచ్చయ్యపల్లి నుండి మందమర్రి కి 2 కోట్ల 85 లక్షల డబ్బులు మరియు 2 కిలోమీటర్ల 300 మీటర్లకు గాను సాంక్షన్ అయినయ్ ఇందుకుగాను బుచ్చయ్యపల్లి పెద్దదుబ్బ ఆకనపల్లి మార్గంలో వెళ్లే ప్రజలు 50 సంవత్సరాల కల నెరవేరిందని గ్రామస్తులు రోడ్డు పనికి అందరూ సహకరించారు.కానీ బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడైన యాదనవేని రాజయ్య తన పొలం కంచ కోసం రోడ్డుపైనే టేకు చెట్లు నాటి భవిష్యత్తులో ఈ రోడ్డు వస్తుందని గమనించి తనకున్న టిఆర్ఎస్ నాయకుల అండదండలతో మంచి టేకు చెట్లు నరికించి పనికిరాని టేకు చెట్లను రోడ్డుపైనే ఉంచి వాటికోసం ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా రోడ్డు పనులను జరగకుండా వాటి దగ్గరికి వచ్చిన గ్రామస్తులపై కేసులు పెట్టడానికి రాజకీయంగా వ్యూహం చేస్తూ ఈ రోడ్డు పనులను అడ్డుకుంటున్న టిఆర్ఎస్ అధ్యక్షుడైన యదనవేని రాజయ్య మీద వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలందరం కోరుకుంటున్నాం అని ప్రజలు అన్నారు.



## తెలంగాణ ఎడ్యుకేషన్ సెక్రటరీ బుర్ర వెంకటేశంని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, జూన్ 19,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ని బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ ఉపాధ్యాయుల కొరతపై చర్చించరని తెలియజేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో గల ఉపాధ్యాయుల కొరతపై చర్చించి త్వరగా ఉపాధ్యాయులను నియమించి తమ నియోజకవర్గ గిరిజన బిడ్డలకు నాణ్యమైన చదువును అందించేలా చూడాలని,అలాగే పలు పాఠశాలల భవనాల కొరకు సెక్రటరీని కోరగా సెక్రటరీ సానుకూలంగా స్పందించారని. గిరిజన ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలు అదేవిధంగా నియోజకవర్గంలో గల పలు ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువ ఉందని దాని వలన పేద కుటుంబ విద్యార్థులు నష్టపోతున్నారని ,కుటుంబ పరిస్తులను బట్టి ప్రవేటు పాఠశాలలో చదివిపించలేక తమ తల్లిదండ్రులు చదువు మానిపించేస్తున్నారని, దీనిని దృష్టి పెట్టుకొని వీలైనంత త్వరగా ఉపాధ్యాయులను నియమించాలని కోరినట్లు తెలియజేశారు.

### ఆర్ఎంపీ డాక్టర్లకు మద్దతుగా

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఎంపీల అక్రమ దాడులు, అరెస్ట్ లను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ఎంపీ డాక్టర్లకు మద్దతుగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం తెలిపారు, అనంతరం మాట్లాడుతూ గ్రామాలల్లో ఆర్ఎంపీల సేవలు అభినందనీయమని వారు పేద ప్రజలకు నిస్వార్థంగా చేస్తున్న సేవలను చూడలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ దాడులకు అరెస్టులకు పాల్పడడం సిగ్గు చేటని 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో ఎన్నడూ లేని విధంగా ఎక్కడ కానరాని ఆర్ఎంపీలపై దాడులు అరెస్టులు ఈ 6 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కనిపించడం రేవంత్ ప్రభుత్వానికి సిగ్గు చేటని ఇలాంటి అమయకులపై జరుగుతున్న కుట్రలపై న్యాయ పోరాటాలు చేయడానికే బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలియజేశారు.

### వైద్య శిబిరాన్ని సద్వినియోగం

## చేసుకున్న గ్రామ ప్రజలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలం ఎర్వచింతల్ గ్రామంలో హర్ష మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని వైద్యులతో పాటు ఆ గ్రామ అభివృద్ది కమిటీ చైర్మన్ కొడారి రవీందర్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఆ గ్రామంలోని సుమారుగా 800 మందికి ఉచితంగా వైద్య సేవలనందించారు. రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణకు మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్ కుమార్ కొక్కుల,శ్రావణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ లు బండారి రవీందర్,డి వెంకటేశ్వర్,పిఏసిఎస్ డైరెక్టర్ బల్గం భీమన్న,మాజీ సర్పంచ్ అద్వాల చిన్న రాజన్న,విడిఏ బి రవీందర్, కొడారి రవి గ్రామస్థులు పాల్గొన్నారు.



### తిర్యాణి మండలాన్ని

## రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి

### - కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జూన్ సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని నీతి అయోగ్ సమీక్షా కార్యక్రమంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.



బుధవారం తిర్యాణి మండలం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నీతి ఆయోగ్లో ఉన్న 39 అంశాలపై జిల్లా, మండల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్



పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో రాష్ట్రంలో 8 మండలాలను ఎంపిక చేయగా అందులో తిర్యాణి మండలం ఒకటి అని తెలిపారు. తిర్యాణి మండలాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని అధికారులను ఆదేశించారు. నీతి ఆయోగ్లోని విద్య, వైద్యం,వ్యవసాయం, సామాజిక అభివృద్ధి, ఆర్థిక చేకూర్పు మొదలైన ఐదు విభాగాలు 39 అంశాలపై పనిచేస్తున్నాయన్నారు.ఈ ఐదు విభాగాలు ఇతర శాఖల అధికారులతో సమన్వయంచేసుకుంటూ మండలాన్ని అభివృద్ధిపథంలో తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం భట్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, సీడీపీవో సాదియా రుక్సానా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో

## మున్సిపల్ సాధారణ సమావేశం

**బెల్లంపల్లి జూన్ 19 సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గౌరవ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.రానున్న వర్షాకాలం దృశ్య 34 వార్డులలో ఉన్న పట్టణ ప్రజలు దోమల మరియు ఈగల బారిన పడకుండా ఉండడానికి మురుగు కాల్వలలో వేయుటకు లైమ్ పౌడర్ కొనుగోలు చేయుటకు కౌన్సిల్ సభ్యులు ఆమోదించినారు.వర్షాకాలం దృశ్య దోమల వలన వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి గాను 34 వార్డు లకు గాను 4 స్ప్రేయింగ్ మిషన్స్ కొనుగోలు చేయడం గౌరవ కౌన్సిల్ సభ్యులు ఆమోదించినారు. పట్టణ డెవలప్మెంట్ కోసం తగు ఫండ్ కొరకు కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే కు చెప్పడం జరిగింది. ఎందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది.




### తమచే కొందరు కౌన్సిలర్లు

## ఇళ్ళలో పనులు చేయించుకున్నారు

### - మమ్మల్ని పనిభారం నుంచి కాపాడండి

### - ఎమ్మెల్యేకు మున్సిపల్ శానిటరీ సిబ్బంది వేడుకోలు

**బెల్లంపల్లి, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తో మున్సిపల్ని శాటరీ సిబ్బంది మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాము న్నదే తక్కువ



సిబ్బంది కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు తమచే ఇళ్లల్లో పనిచేయించుకోవడంతో ఇళ్లల్లో బయట పనిచేయడం కష్టంగా ఉంది అధిక పని భారం మోపుతున్నారు తమకు వారి నుంచి రక్షణ కల్పించండి సారు అంటూ బెల్లంపల్లి మున్సిపల్ పారిశుధ్యకార్మికులు బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను వేడుకున్నారు. బెల్లంపల్లి మున్సిపల్ సమావేశంలో పాల్గొన్నందుకు వచ్చిన ఎమ్మెల్యే ను పారిశుద్ధ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కలిసి తమ గోడు వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు రాళ్ళబండి సురేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో 60 మంది కార్మికులు ఉండగా వారిలో 10 మదిని కలెక్షన్ బాయిలు గా, మరో 15 మందిని వివిధ రకాల పనులకు వాడుకుంటున్నారని మిగతా 34 వార్డు లకు కేటాయించారని తెలిపారు వీరిలో 15 మంది వరకు మున్సిపల్ కౌన్సిలర్లు తమ ఇళ్లలో పని చేయించుకుంటూ ప్రైవేట్ పనులు వాడుకుంటున్నారని దీంతో పారిశుద్ధం పనులు కౌన్సిలర్ల ఇళ్లల్లో పనులు చేయించుకోవడం ద్వారా తాము అధిక పని భారానికి గురవుతున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్నందున అదనంగా పారిశుద్ధ సిబ్బంది పెంచాలని ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

### కొత్త రోడ్డు ఏరియాలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

**శ్రీరాంపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త రోడ్డు ఏరియాలో శ్రీరాంపూర్ సిఐమోహన్,ఎస్ఐ సంతోష్,పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఏరియాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కార్డెన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం బుధవారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి శ్రీరాంపూర్ ఏరియాలో కొత్త వారు ఎవరు వచ్చినా వాళ్ళ వివరములు తెలియజేయాలని, ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని,చట్ట వ్యతిరేక కార్యకలపాలు చేసిన కఠిన చర్యలు తీసుకోబడుతాయని,దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపి,అదే విధంగా కొత్త రోడ్డు జంక్షన్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కాలనీ వాసులకు సూచించడం జరిగింది. వెహ్కిల్స్ యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసి అందరు తప్పనిసరిగా అన్ని వాహన ధృవీకరణ పాత్రలు తీసుకోవాలనీ తెలిపి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.



## చిరుత పులి దాడిలో ఎద్దు మృతి

### - అడుగులను చూసి గుర్తుపట్టిన అడవి శాఖ అధికారులు



**తలమడుగు,జూన్19.సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుచులాపూర్ అడవి శివారు ప్రాంతంలో చిరుత పులి దాడిలో కుచులాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణం ఆశన్న ఎద్దు మేతకు వెళ్లి చిరుత పులి దాడిలో మృతి చెందినట్లు రైతు



ఆశన్న. తెలిపారు. ఈ విషయమై అడవి శాఖ అధికారులకు. మండల పశువద్యాధికారికి తెలియజేయడంతో బుధవారం అడవి శాఖ అధికారులు కుచులాపూర్ పాల్సి అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టగా అడవి ప్రాంతంలో ఆశన్నకు చెందిన ఎద్దు లభ్యమైందన్నారు. అదేవిధంగా చుట్టుపక్క ప్రాంతాల్లో. చిరుతపులి సంచరించినట్లు. అడుగులు కనబడ్డాయని, అటు విశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రణవీర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు గ్రామీణ ప్రజలు గుంపులుగా వెళ్లాలని సూచించారు.అడవిలో పశువులు మేపే పశు వుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అనంతరం చిరుత పులి దాడిలో. మృతి చెందిన. ఎందుకు. మండల పశువైద్యాధికారి దుదురాం రాథోడ్ పోస్టుమార్టం. నిర్వహించారు. చిరుత పులి దాడిలో మృతి చెందిన. ఎద్దు విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందన్నారు.బాగా చిరుత పులి దాడిలో మృతి చెందిన ఎద్దుకు. నష్టపరిహారం కింద రైతుకు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరారు. ఇందులో అట్రస్ శాఖ అధికారులు. అవినాష్. తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాహుల్ గాంధీ

## పుట్టిన రోజు వేడుకలు

**బోథ్, జూన్ 19,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకను బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి మాట్లాడుతూ రానున్న సమీప భవిష్యత్తులో ఇండియా కూటమిని ముందుకు నడుపుతూ భవిష్యత్తులో ప్రధాని అవుతారని,దేశంలో భారత రాజ్యాంగ రక్షణ, కుల మత ప్రాంత భేదాలు లేకుండా అందరినీ ఏకం చేసి ముందుకు తీసుకు వెళ్తున్న విజన్ ఉన్న నాయకుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ పట్టణ ఎంపిటిసి షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, వైస్ ఎంపీపీ లింభాజీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, సీనియర్ నాయకులు భోజన్న, జీకే గంగాధర్, వి రాజశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్లు గొర్ల రాజు యాదవ్, లోలపు పోశెట్టి, కురుమే గంగారం యూసుఫ్, రహీముద్దీన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని తమ నాయకునికి శుభాకాంక్షలు తెలిపారు.



# మందమర్రి పట్టణ ఆధునీకరణకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మందమర్రి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మందమర్రి మండల కేంద్రంలోని నర్సరీ, డంపింగ్ యార్డుతో పాటు మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందమర్రి పట్టణాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో చెత్త, చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పూడిక తీసి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. వర్షాకాలంలో నాటేందుకు అవసరమైన మొక్కలను లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో సిద్ధం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి



అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సందర్శిస్తూ క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని, కేటాయించిన అభివృద్ధి పనుల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కావడంతో కీటక జనిత వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిధిలో బడి బయట, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎం.పి.పి. బీరయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ డే సందర్భంగా అవగాహన సదస్సు




**శ్రీరాంపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి వృత్తి శిక్షణ కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ సికిల్ సెల్ డే సందర్భంగా అవగాహన సదస్సు సింగరేణి కార్మికులకు నిర్వహించడం జరిగినది. మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి తీవ్రత ఎక్కువగా వున్నదని వ్యాధి లేని జిల్లాగా వ్యాధిలేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని వ్యాధి లేని రాష్ట్రంగా వ్యాధి రహిత రాష్ట్రగా మార్చాలని,తలసేమియా సికిల్ సెల్ వ్యాధిని నివారించుటకు పెండ్లికి ముందు యువతి యువకులకు హెచ్ బి ఏ 2 అనే రక్తపరీక్షలు చేసుకోవాలని,ఇద్దరు వ్యాధి వాహకాలు పెండ్లి చేసుకోకూడదని తెలిపారు. జిల్లాల లోని సేవసంస్థలు, విద్య సంస్థలు ముందుకు వచ్చి వ్యాధిపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, వ్యాధి లేని తెలంగాణ వ్యాధిరహిత సమాజం స్థాపించదానికి ప్రతి ఒక్క సేవాసంస్థలు ముందుకు రావాలని అన్నారు.మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో తల సేమియ సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్ష హెచ్ బి ఏ 2 కేవలం రూ.500/- రూపాయలు తీసుకోవడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు.ఇటీవల హైదరాబాదులో జరిగిన ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా రాజ్ భవన్ లో శ్రీరాంపూర్ ఏరియా వృత్తి శిక్షణ కేంద్రం రాజకుమార్ 54 సార్లు రక్తం ఇచ్చినందుకు రాష్ట్ర గవర్నర్ అవార్డు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా ఎంవిటిసి యాజమాన్యం ,మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో సర్టిఫికెట్ మేనేజర్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎం.వి.టి.సి మేనేజర్ రామారావు, హెడ్ ఓవర్ మెన్ రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి ,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చుంచు శంకర్ వర్మ, రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్

**మంచిర్యాల,జూన్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలో థీమ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్, మున్సిపల్ అధికారులతో కలిసి మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్, రాముని చెరువు ప్రాంతాలతో పాటు ఐ.బి. చౌరస్తా, ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో థీమ్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరుగుతుందని, ఈ క్రమంలో శ్రీనివాస గార్డెన్స్ ఏరియాతో పాటు రాముని చెరువు ప్రాంతాలలో భూములను పరిశీలించడం జరిగిందని, స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో డా? బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు అన్ని అనుమతులతో సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 6వ తేదీ వరకు లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటంతో పనులు నిలిపివేయడం జరిగిందని, త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ప్రజలకు ఉపయోగపడేలా పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. మధు, ఎ. ఈ. రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .

### - జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం భట్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వైద్యశాఖాధికారి తుకారాంభట్ ఒక ప్రకటనలో తెలిపారు. 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలు జిల్లాలో 1,73,494 మంది ఉన్నారని అన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలతో పాటు బడిబయట ఉన్న పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవడం పిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమని తెలిపారు. ఏదియినా కారణంచేత పిల్లలు ఈనెల 20న మాత్రలు తీసుకోనట్లయితే జూన్ 27న మరోసారి అవకాశం ఉంటుందని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన అనంతరం అందించాలని, ఏదయినా ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులకు తెలియపరచాలని చెప్పారు. పిల్లలకు మాత్రలు అందించే ముందు వారి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకుని, ఆరోగ్యంగా ఉంటేనే అందించాలని సూచించారు. పిల్లలెవరికీ మాత్రలు ఇంటివద్దకి ఇవ్వకూడదని చెప్పారు.

## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు

**కడెం,జూన్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూరు గ్రామానికి చెందిన పోతరాజు ప్రవీణ్ కడెం నుండి అతని స్వగ్రామం అయిన లింగపూర్ కి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో అతని పాస్ పోర్ట్ ఎక్కడో పడి పోయింది అని అన్నారు. ఎవరికైనా మార్గ మధ్యలో దొరికితే దయచేసి 6303084522 నంబర్‌కి కాల్ చేసి తెలుపవల్సినదిగా కోరుతున్నాడు.




## నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ అధికారికి ఘన సన్మానం

**మందమర్రి టౌన్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

నూతనంగా జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా మందమర్రి ఏరియాను సందర్శించిన బండి వెంకటయ్య ను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ వారిని సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎస్టేట్ కార్పొరేట్ బండి వెంకటయ్య మందమర్రి ఏరియాలోని ఆర్%డ%ఆర్ సైట్లను, సోలార్ పవర్ ప్లాంట్లను, ఎస్టేట్ కి సంబంధించిన కేకే ఓసి భూ సమస్యల వివరాలను జిఎంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి రవీందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ కే ప్రసాద్, సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డివై ఎస్టేట్ అధికారి వెంకటరెడ్డి, డివై ఎస్టేట్స్ కార్పొరేట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అత్యవసర సమయాలలో

## ప్రాణరక్షణ దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా కృషి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యా,జూన్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు, గర్భిణులకు అత్యవసర సమయాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించినందున రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, సొసైటీ సభ్యులతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న జరిగిన రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ గవర్నర్ అవార్డు పొందడం అభినందనీయమని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-మంచిర్యాల ద్వారా రక్త నిధి కేంద్రం, తలసేమియా సికిల్ సెల్ బ్లడ్ ట్రాన్స్మిషన్ సెంటర్, అనాథ- వృద్ధుల ఆశ్రమం లాంటి అనేక విధాలుగా సమాజానికి సేవలు అందించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం-మంచిర్యాల తరుపున జిల్లా అధ్యక్షులు గీట్ల సుమిత్, ప్రధాన కార్యదర్శి కమ్మల గోవర్ధన్తో జిల్లా కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో నాల్గవ తరగతి ఉద్యోగుల పాత్ర కీలకమని, అధికారుల ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యులు మధుసూదన్రెడ్డి, జిల్లా కోశాధికారి సత్యపాల్రెడ్డి, కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాకచక్యంతో నేరస్తుని పట్టి రిమాండుకు తరలింపు

**రామకృష్ణాపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల్ రెడ్డి కాలనీకీ చెందిన నాన్నపు రాజు చంద్రకాంత్ (43) కార్ డ్రైవర్ గా పని చేస్తున్న వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు, జల్సా లకు సరిపోక అప్పుల పాలు అయ్యాడు. లగ్జరీ లైఫ్ కోసం అలవాటు పడిన అతను సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకొని జూన్ 16 వ తేదీన గద్దె రాగడిలోని అమ్మ గార్డెన్ ఏరియా నందు ఇంటికి తాళం వేసిన ఇంటిలో చొరబడి లెనోవా లాప్ ట్యాప్, పోచమ్మ టెంపుల్ ఏరియాలో ఇంటికి తాళం వేసిన ఇంట్లో నుండి అసస్ కంపెనీ లాప్ ట్యాప్ దొంగతనం చేయడం జరిగింది, బుధవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో క్యాతనపల్లి ఎక్స్ రోడ్డు వద్ద రామకృష్ణాపూర్ ఎస్సై వెహికల్స్ చెక్ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన స్కూటీ డ్రైవర్ను విచారించి స్కూటీని చెక్ చేయగా అందులో లెనోవా లాప్టాప్, అసస్  లాప్టాప్ దొరికినవి అతనిని విచారించగా నేరం అంగీకరించడంతో రిమాండ్ కీ తరలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. హెడ్ కానిస్టేబుల్ అజయ్, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుల్ సంపత్ లను  సి ఐ శశిధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



ప్రజలకు సికిల్ సెల్ అనీమియా

## వ్యాధిపై అవగాహన పెంచాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి టౌన్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

రాబోయే తరానికి సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, వ్యాధిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, ప్రచారం మరింత వేగవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా మెడికల్ హెల్త్ అధికారి డాక్టర్ అనితా ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బుధవారం తల సేమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రాహుల్, జడ్పీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కల్పించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాష్ రూమ్ సేవలను ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా బాత్రూం లు లేవని, విద్యార్థులు బోజనం చేసేందుకు వారి సౌకర్యార్థం డైనింగ్ హాల్ నిర్మించాలని కళాశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా కలెక్టర్ ను కోరగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.  ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, డిప్యూటి తహసీల్దార్ రవీందర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ బీరయ్య, హెల్త్ ఆఫీసర్ రమేష్, డిహెచ్ఎ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేలలో తేమ ఉన్నప్పుడే పంట విత్తుకోవాలి

**పెంబి, జూన్ 19,సూర్య మేజర్ న్యూస్:**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది రైతులు విత్తనాలు వేసుకునే తొందరలో ఉన్నారని, బరువైన నేలల్లో 60 మి.మీ, తేలికపాటి నేలలో 30 మి.మీ వర్షపాతం నమోదు అయ్యేదాకా వేచి చూసి నేలలో సరైన పదను ఉన్నప్పుడే విత్తనాలు వేసుకుంటే మొలక శాతం బాగుంటుందని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున తాటిగూడ, పులగంపాండ్రి గ్రామాలలో విత్తన నాణ్యత, పంట తొలిదశ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. బ్రాండెడ్ కంపెనీ విత్తనం కొన్నా సరే రైతులు విత్తుకునే ముందర మొలకశాతం పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. పత్తి గింజలలో కనీస మొలక శాతం 60 కాగా మొక్కజొన్న విత్తనాలకు 80 నుండి 90 శాతం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి ఫౌండేషన్ పెంబి ప్రతినిధి శ్రీకాంత్, మరియు రైతులు పాల్గొన్నారు.




## ఎంపీ గోడం నగేష్ కి సన్మానం

**పెంబి, జూన్ 19,సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎంపీ గోడం నగేష్ ను బుధవారం పెంబి మండల నాయకులు మర్యాద



పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెంబి మండల అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంబి మండల బీజేపీ అధ్యక్షుడు ఐదు వెంకటేష్, జనరల్ సెక్రెటరీ ఎయ్య నాగరాజు,కిషన్ మోర్చా అధ్యక్షుడు పుప్పాల రవి,ముడుగుల సురేష్, నాయకులు మట్ట రాజబాబు కొత్తపల్లి శ్రీధర్, చింతకింది రాజేందర్, కొమరం ఆనందరావు,గుడిసెరాజేందర్ కృష్ణారెడ్డి,టేకం భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా.రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ద్వారానే దేశంలో విద్యా, ఉపాధి అవకాశాలు. పెరుగుతాయని. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్ పెరుగుతాయాని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. 2004, 2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు “భారత్ జోడో యాత్ర” పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే నన్నారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, యువ కిశోరుడు, రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. ఈ దేశంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ ఎండీ అరిఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రవికుమార్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుత్తికొండ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు చాతరాజు రాజేష్, శివ, లింగంపల్లి సుధాకర్, మడిపెల్లి స్వామి, నడిమెట్ల రాజన్న, అమీర్, హాజీ,  సతీష్, సూరం చంద్రమౌళి, మాడిశెట్టి శ్రీకర్, రాజేష్, రాకెష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ లో..**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత భావి ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఖానాపూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ  భారత్ జోడోయాత్ర కొన్ని వేల కిలోమీటర్లు చేపట్టారని దీని ప్రభావమే దేశాన్ని ఏకం చేసిందన్నారు భవిష్యత్తులో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధోనీ కెని దయనంద్,మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ చైర్మన్ అంకం రాజేందర్ మండల కో అప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్,మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్,సినియర్ నాయకులు ఆమనుల్లా ఖాన్,జన్నారపు శంకర్,తోట సత్యం,లక్ష్మీ పతి గౌడ్,అద్వల శంకర్, మైస శ్రీనివాస్,ఆశోక్,మ్యాదరి రాజేశ్వర్,మిర్జా బేగ్,షారుఖ్ ఖాన్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## అభయ హస్తంలో భాగంగా లబ్ధి పొందని వారు మరోసారి దరఖాస్తు చేసుకోగలరు - క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్: ఎన్. మురళీకృష్ణ

**రామకృష్ణాపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయా హస్తం 6 గ్యారంటీ అమలులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మహాలక్ష్మి పథకం 500 కు గ్యాస్ సిలిండర్ అలాగే గృహ జ్యోతి పథకం కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కి సంబంధించి ఇప్పటివరకు లబ్ధి పొందని వారు మరొకసారి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్.మురళీకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు, ప్రతిరోజు ఉదయం 10:30 నుండి 1:30 వరకు భోజన విరామం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుదారులు క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రం ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు, మరోసారి దరఖాస్తు చేసుకోదలచిన లబ్ధిదారులు 1) ప్రజా పాలన రసీదు 2) ఆధార్ కార్డు 3) రేషన్ కార్డు 4) కరెంట్ బిల్లు 5) గ్యాస్ బిల్, ఈ క్రింది పత్రాలు తమతో తీసుకురావాలని పేర్కొన్నారు.

## రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్ జూన్ 19, సూర్య మేజర్ న్యూస్**

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి పై బుధవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,లోక భూమా రెడ్డి, రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగం ఏదైనా విలువలు,నాణ్యతకు పెద్ద పీట వేసారని,ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అద్భుత విజయాలు సాధించిన రామోజీరావు మరణం మీడియా రంగానికి, యావత్ తెలుగు జాతికి తీరనిలోటని పేర్కొన్నారు.

## మహిళ పై దాడి చేసిన కేసులో ముగ్గురికి శిక్ష ఖరారు

**రామకృష్ణాపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

మహిళపై దుర్భాషలాడి దాడి చేసిన ముగ్గురు నిందితులకు శిక్ష ఖరారు మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన భూక్యా బాబురావు (36) భూక్య భీమా (40) భూక్య ప్రవీణ్ (22) అనే ఈ ముగ్గురు కలిసి అదే గ్రామానికి చెందిన భూక్య లక్ష్మి తో 2021 జనవరి 11న గొడవ పెట్టుకుని భూక్యా లక్ష్మీపై దుర్భాషలాడి దాడి చేసి ఆమెను చంపుతామని బెదిరించినందున, భూక్యా లక్ష్మి రామకృష్ణాపూర్ పోలీసు స్టేషన్ యందు ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ఐ కే.రవి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేయగా విచారణ సమయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీనివాస్ ఈ కేసుకు సంబంధించిన సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ షహీన్ సుల్తానా కేసును వాదించారు, వాదోపవాదనలు విన్న తర్వాత జ్యూడిషల్ ప్రిన్సిపాల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సంపత్ నిందితులకు ఒక నెల జైలు శిక్ష, 1000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును ఇవ్వడం జరిగిందని రామకృష్ణాపూర్ ఎస్ఐ. జీ. రాజశేఖర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు, ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్స్ గులాం దస్తగిరి లను అప్పటి ఎస్ఐ. కె.రవి ప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్ లను రామగుండం సిపి ఎం. శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి పట్టణ సీఐ. శశిధర్ రెడ్డి వీరిని అభినందించారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

**నిర్మల్ జూన్ 19, సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో సీడీపీఓ కార్యాలయంలో రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసచారి మాట్లాడుతూ 1975 నుంచి చాలీచాలని జీతాలతో అంగన్వాడీలు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలన్నారు.

## శ్రీవచ సేవాసంస్థ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్



**మందమర్రి టౌన్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

సమాజంలో యువత సేవాభవాన్ని ఎంచుకోవడం అభినందనీయమని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి అన్నారు. నూతనంగా ఏర్పాటైన శ్రీవచ సేవాసంస్థ సభ్యులతో కలిసి హైదారాబాద్ లోని తన స్వగృహంలో బుధవారం శ్రీవచ సేవాసంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పరోపకారం మిథం శరీరం అన్న ఆర్యోక్తి ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ప్రజలకు తమవంతు సేవా అందించేలా సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పదిమందికి ఆదర్శంగా ఉండాలని కోరారు. స్వచ్ఛందంగా సమాజ హితం కోసం సహాయమే ఆయుధంగా, సమాజ సేవే లక్ష్యంగా, మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో పనిచేస్తూ సేవా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీవచ సేవాసంస్థ సభ్యులైన శ్రీకాంత్, చంద్రకాంత్, వెంకటస్వామి, సాగర్, కిషోర్ ల సేవా స్ఫూర్తిని చాటుతూ మిత్రబృందాన్ని ఎమ్మెల్యే వివేక్ ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన నిర్మాణ పనులు ప్రారంభించినఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి జూన్ 19, సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం శ్రీ నిధుల కింద రూ.13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్ నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా డ్యాంగాపూర్ గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలోనూ పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు.

## రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు

**మందమర్రి టౌన్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

జాతీయ కాంగ్రెస్ నేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలను బుధవారం మందమర్రి పట్టణంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి మనోవికాస్ పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా కేకు కట్ చేసి, విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబమని, తెలంగాణ రాష్ట్రం ఇప్పించిన సోనియా గాంధీ కుమారుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా భావిస్తూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ హైదరాబాదులోని అమీర్ పేట్ జిహెచ్ఎంసి పారిశ్శుధ్ధ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మంద తిరుమల్ రెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, రాయబారపు కిరణ్, పైడిమల్ల నర్సింగ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, ఎండీ పాషా, సంగి సధి, ఎర్ర రాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు, చెన్నూరు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వడ్లూరు సునీల్ కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిండి ఐలయ్య, మంకు రమేష్, కడలి శ్రీనివాసరావు అందుగుల లక్ష్మణ్, తుంగపిండి విజయ్, సునార్కర్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకురాల్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 19, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నేత ఎంపీ రాహుల్ గాంధీ 55 వ జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు రఘునాథ్ రెడ్డి , అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రణ త్యాగాలు చేసిన కుటుంబంలో జన్మించి దేశ రక్షణ కోసం ప్రజల కోసం తపిస్తూ సాగుతున్నా బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు గాండ్లా సమ్మయ్య , గోపు రాజం, పలిగిరి కనకరాజు, బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్, బత్తుల వేణు, కనకం వెంకటేశ్వర్లు, అఫ్జల్ లాడెన్, మరపల్లి రాజయ్య, గూడ సత్తయ్య, నక్క శ్రీనివాస్, గండి కుమార్, కుర్మా సురేందర్, పందిరి లింగయ్య, కుర్మా మహేందర్, ఆకుల వెంకటస్వామి, దముక రమేష్, సంపత్, వెంకట్ రెడ్డి, భాస్కర్, రాజేందర్ మహిళ నాయకురాళ్ళు శారద, దీపా, సృజన, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సందర్బంగా నోట్ బుక్స్ పంపిణీ

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

భావిభారత ప్రధాని, భరత్ జోడో యాత్ర ద్వారా ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న వాడు రాహుల్ గాంధీ అని ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు ముత్తె చందు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ముత్తె సుధాకర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, స్కెచ్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబం అన్నారు. ఏఐసీసీ అధ్యక్ష పదవిని, 2004, 2009 లో ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.

**బెల్లంపల్లి టౌన్, జూన్ 19 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర వారి గణనీయమైన సేవలు భావితరాలకు చాలా అవసరమని తెలిపారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏదైతే హామీ ఇచ్చిందో 6 గారెంటీలు వాటిని అమలుపరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుముల శంకర్ బండి రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు లక్షెటిపేట. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం కనీస సౌకర్యాలు లేకుండా . ఫైరు గ్రౌండ్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా ఎనిమిదవ తరగతి గుర్తింపు లేకున్నా అడ్మిషన్లు చేపడుతు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు మరియు టై, బెల్టు, పుస్తకాలు అమ్ముతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ధనార్జనే ధ్యేయంగా దోచుకుంటున్నారని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు తక్షణమే ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ యొక్క పాఠశాల పై విచారణ చేసి చర్యలు తీసుకొని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, బచ్చలి ప్రవీణ్ చేరాల వంశీ, పురేళ్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

